- రైతుబంధును అడ్డుకున్నది ఆ పార్టీలే..
- ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు ఖాయం
- అవినీతిపరుడు కాబట్టే సుధీర్‌రెడ్డికి టికెట్ ఇవ్వలేదు..
- కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్ భూ కబ్జాదారు
- ఆడపడుచులకు అన్న.. వృద్ధులకు పెద్దకొడుకు సీఎం కేసీఆర్
- పలు గ్రామాల్లో మంత్రి ప్రచారం
- మల్లారెడ్డికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు


ప్రచారంలో భాగంగా ప్రతాపసింగారంలో స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి


చౌదరిగూడలో జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొని ఓటర్లకు విజయ సూచికను చూపిస్తున్న మంత్రి మల్లారెడ్డి


ప్రతాపసింగారంలో భారీ ర్యాలీలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, ప్రజలు

# కాంగ్రెస్, బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి


కీసరలోని శివాజీనగర్ కాలనీలో తమిళ మహిళలతో కలిసి సమస్యలు తెలుసుకొని వారితో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి


ఘట్‌కేసర్‌లో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 28: అభివృద్ధి నిరోధకులు, రైతులకు రైతుబంధు రాకుండా అడ్డుకున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని మంత్రి మల్లారెడ్డి ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని ప్రతాపసింగారంలో మంగళవారం మంత్రి మల్లారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధాన వీధుల గుండా ప్రచారం చేశారు.అనంతరం చౌదరిగూడలో పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సుధీర్‌రెడ్డిని నమ్మి గతంలో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే గెలిచిన అనంతరం ధనదాహంతో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని విమర్శించారు. అందుకే పార్టీ ఈ సారి సుధీర్‌రెడ్డిని పక్కన పెట్టి నాకు టికెట్ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డబ్బులకు అమ్ముడు పోయిన సుధీర్‌రెడ్డి,మల్లారెడ్డిని ఓడిస్తానని శపథం చేస్తున్నాడని, కానీ నేను భారీ మెజార్టీతో గెలిచి తన సత్తా ఏంటో అనికి చూపిస్తానని, నీవు మేడ్చల్ విడిచి వెళ్లిపోతావా అని మంత్రి సవాల్ విసిరారు. కాలం చెల్లిన కాంగ్రెస్‌ను ప్రజలు బొందపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. దొంగలంతా ఒక్కటయ్యారని, భూకబ్జాదారు వజ్రేశ్‌యాదవ్, అవినీతి పరుడు సుధీర్‌రెడ్డి ఒక్కటి కావడమే ఆ పార్టీకి మరింత నష్టం చేసిందన్నారు. ఆడపడుచులకు అన్నగా, వృద్ధులకు పెద్ద కొడుకుగా సీఎం కేసీఆర్ వారి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి అండగా నిలబడ్డాడని అన్నారు. ప్రతాపసింగారం, చౌదరిగూడ గ్రామాల్లో మల్లారెడ్డికి మహిళలు ఘన స్వాగతం పలికి మంత్రికి మద్దతుగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, సర్పంచ్‌లు శివకుమార్, రమాదేవి రాములు గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### ఆశీర్వదించండి.. ఘట్‌కేసర్‌ను మరింత అభివృద్ధి చేస్తా

ఘట్‌కేసర్: అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించి బీఆర్ఎస్‌ను బలపర్చాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇప్పటి వరకు ప్రజలు ఆశించించిన అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో ముందుకు తీసుకపోతున్నారని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు రాష్ట్రం అభివృద్ధి జరుగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు గుర్తుకు వస్తారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు ప్రజల నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే ఘట్‌కేసర్ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఘట్‌కేసర్‌లో ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.


కేశవరంలో ప్రచారం చేస్తున్న గ్రామ అధ్యక్షుడు భూమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ శ్రేణులు


అలియాబాద్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


బోడుప్పల్ 5వ డివిజన్‌లో కిరాణంషాపు యజమానిని ఓటు అభ్యర్థిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, తదితరులు


పీర్జాదిగూడ 25వ డివిజన్‌లో ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తున్న కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి, నాయకులు


నాగారం మున్సిపాలిటీలో ప్రచారంలో ఇంటింటికీ కరపత్రాలను అందజేస్తున్న యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ వామన్, నాయకులు

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకురాలు

మేడ్చల్, నవంబరు 28: మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీరుడి లావణ్య సుధీర్ఘ కాలంగా బీజేపీలో కొనసాగి మంగళవారం బీజేపీని వీడి మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌తో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గౌడవెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యుడు సుదర్శన్ రెడ్డి, సింహాల్ యాదవ్, అప్పల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ లావణ్యను పార్టీకి ఆహ్వానిస్తున్న మంత్రి మల్లారెడ్డి


నాగారం పట్టణంలో కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరుతున్న బీఆర్ఎస్ యువ నేత కౌకుంట్ల రాహుల్ రెడ్డి, నేతలు